# సాక్షి వైఎస్ఆర్ జిల్లా

ఆదివారం । 27 । ఆగస్టు । 2023




## షరీఫ్‌కు గిడుగు పురస్కారం



వేంపల్లె : కథారచయిత వేంపల్లి షరీఫ్‌కు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు భాషా పురస్కారం ప్రకటించారు. ఈమేరకు అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయ్ బాబు శనివారం లేఖ పంపారు. ఈ నెల 29న విజయవాడలో షరీఫ్‌కు పురస్కారం ప్రదానం చేయనున్నారు.

## సత్యాగ్నికి కవిత పురస్కారం



కడప కల్చరల్ : సాహిత్యవేత్త షేక్ హుస్సేన్ సత్యాగ్నికి ఆచార్య కేతవిశ్వనాథరెడ్డి స్మారకంగా జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేయనున్నామని కవిత విద్య సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అలపర్తి పిచ్చయ్య చౌదరి శనివారం తెలిపారు.

## వాతావరణం

గరిష్టం/కనిష్టం
35.9/26.3

జిల్లాలో శనివారం 26.3 - 35.9 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 8.5 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

- కడప అగ్రికల్చర్


## అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...




YSR జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 86888 30051 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

| నియోజకవర్గం పేరు | టన్ను ఇసుక ధర | నియోజకవర్గం పేరు | టన్ను ఇసుక ధర |
|---|---|---|---|
| కడప | రూ. 775/- | మైదుకూరు | రూ. 920/- |
| కమలాపురం | రూ. 615/- | పులివెందుల | రూ. 760/- |
| ప్రొద్దుటూరు | రూ. 690/- | జమ్మలమడుగు | రూ. 625/- |
| బద్వేల్ | రూ.1,105/- | | |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

27-08-2023

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు


## లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



మాట్లాడుతున్న పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్

కడప అర్బన్: పర్మనెంట్ లోక్ అదాలత్ (పీఎల్ఏ) ద్వారా ఫిర్యాదు దారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయం పొందొచ్చని ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్మన్ జి. గీత పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవా సదన్ భవనంలో 'శాశ్వత లోక్ అదాలత్' ఆధ్వర్యంలో ప్రాయోజిత సేవా రంగాల్లో న్యాయసేవలపై ప్రభుత్వశాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గీత మాట్లాడుతూ 'పర్మినెంట్ లోక్ అదాలత్' అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగి ఉన్న వారందరికీ ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పర్మనెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు ... భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ తీర్పునకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా రంగాలకు సంబంధించిన సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మినెంట్ లోక్ అదాలత్ నినాదమన్నారు.


























## మద్యం మత్తులో యువకుల వీరంగం

నందలూరు (రాజంపేట) : నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి అర్బన్ పరిధిలోని అరవపల్లెలో శనివారం మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించారు. అతి వేగంగా కారు నడిపి హల్‌చల్ చేయగా.. పాదాచారులు భయభ్రాంతులకు గురయ్యారు. భూమన మల్లారెడ్డి భవన్ సమీపంలో ఉన్న టెలిఫోన్ స్తంభాన్ని కారు ఢీకొంది. అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.




## పరీక్షా ఫలితాలు విడుదల



ఏఎఫ్‌యూ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్‌లోని ఆర్కిటెక్చర్ విభాగానికి సంబంధించిన 2, 4, 6వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను వీసీ ఆచార్య బి.ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్‌రెడ్డి శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డా. ఇ.సి. సుప్రియ, సహాయ అధికారులు ఉదయ్‌ప్రకాష్‌రెడ్డి, ప్రవళ్లిక పాల్గొన్నారు.

# కడపకు సమున్నత గౌరవం

**టీటీడీ పాలకమండలిలో జిల్లా వాసులు ఇద్దరికి చోటు**



మాసీమ బాబు



యానాదయ్య

సాక్షి ప్రతినిధి, కడప : తిరుమల–తిరుపతి దేవస్థానం పాలకమండలి బోర్డు కూర్పులో వైఎస్సార్ జిల్లాకు సమున్నత గౌరవం దక్కింది. జిల్లావాసులు ఇద్దరికి సభ్యులుగా అవకాశం కల్పించారు. రాష్ట్రంలోని 26 జిల్లాలతోపాటు, పొరుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ఆశావహులు ఉన్నప్పటికీ 24 మంది సభ్యులతో చేపట్టిన కూర్పులో ఇద్దరికి అవకాశం లభించింది. దేశానికి రాజు అయినా తల్లికి బిడ్డే అన్నట్లుగా రాజకీయంగా ఆదరించి అక్కున చేర్చుకున్న కన్నతల్లి లాంటి వైఎస్సార్ జిల్లాకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది.

టీడీపీ పాలకమండలి బోర్డు సభ్యులుగా వైఎస్సార్ జిల్లాకు చెందిన మాసీమ బాబు (రాచుపల్లె వెంకటసుబ్బారెడ్డి), సిద్దవటం యానాదయ్యలకు అవకాశం లభించింది. కడప గడపలో ప్రజానీకానికి సుపరిచితుడైన మాసీమ బాబుకు గత పాలక మండలిలోనే ప్రత్యేక ఆహ్వానితుడిగా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినా హైకోర్టు ఉత్తర్వుల కారణంగా ఆ నియామకం రద్దయింది. దేవదేవుని సేవలో పాలుపంచుకునే అవకాశం చేజారడం ఒకింత నిరాశే కల్గించినా, నూతన పాలక మండలి కూర్పులో మాసీమ బాబుకు ముఖ్యమంత్రి పట్టం కట్టారు. గతంలో జిల్లాలో వరుసగా రెండు పర్యాయాలు టీటీడీ బోర్డు సభ్యులుగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఈమారు కడప, కమలాపురం నియోజకవర్గాలకు చెందిన నేతలకు అవకాశం లభించింది.

### యానాదయ్యను వరించిన అదృష్టం

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా కొనసాగుతున్న సిద్దవటం యానాదయ్యకు టీటీడీ బోర్డు మెంబరుగా అదృష్టం వరించింది. రాష్ట్రంలో సామాజిక సమీకరణ కూర్పులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆది నుంచి బీసీలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నారు. అందులో భాగంగా టీటీడీ మెంబర్‌గా బీసీల్లో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈక్రమంలో పలువురి పేర్లు పరిశీలనలోకి లభించినా ఆయా ప్రాంతాల సమీకరణల నేపథ్యంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా కొనసాగుతోన్న సిద్దవటం యానాదయ్య పేరు తెరపైకి వచ్చింది. గతంలో తిరుమల కొండపైన నాయీబ్రాహ్మణుల సమస్యలపై టీడీపీ ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటం నెరిపిన అనుభవం యానాదయ్యకు ఉంది. సామాన్యులకు సముచిత స్థానం కల్పించడంలో దేశంలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతోండడం విశేషం.

## 28న వ్యాయామ ఉపాధ్యాయులకు సమావేశాలు

కడప ఎడ్యుకేషన్ : వైఎస్సార్‌జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో పనిచేస్తున్న అన్ని యాజమాన్యాలకు సంబంధించిన వ్యాయామ ఉపాధ్యాయులకు 28వ తేదీ ఉదయం 8.45 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు వ్యాయామ విద్యపై కాంప్లెక్స్ మీటింగ్ ఉంటుందని డీఈఓ రాఘవరెడ్డి తెలిపారు.

| నియోజకవర్గం | సమావేశం జరిగే ప్రదేశం |
| --- | --- |
| కడప | డీఎస్ఏ ఇండోర్ స్టేడియం, కడప |
| పొద్దుటూరు | ఏబీఎంహెచ్ స్కూల్, పొద్దుటూరు |
| కమలాపురం | జెడ్పీ బాయిస్ స్కూల్, కమలాపురం |
| మైదుకూరు | జెడ్పీ హైస్కూల్, శెట్టివారిపల్లె |
| పులివెందుల | సచివాయం, వేల్పుల |
| బద్వేల్ | జెడ్పీ బాయిస్ స్కూల్ , బద్వేల్ |
| జమ్మలమడుగు | జెడ్పీ హైస్కూల్, ఎర్రగంట్ల |

## ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు



యువకుడితో మాట్లాడుతున్న కడప వన్‌టౌన్ పోలీసులు

కడప అర్బన్ : ఓ యువకుడి ఆత్మహత్యాయత్నాన్ని పోలీసులు అడ్డుకుని, స్థానికుల నుంచి ప్రశంసలు పొందారు. బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప నగరానికి చెందిన పసల చరణ్‌కుమార్(30) కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వెంటనే అతని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు డయల్ 100కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న కడప వన్‌టౌన్ సీఐ ఎన్.వి.నాగరాజు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో చరణ్‌కుమార్ లొకేషన్‌ను కనుగొన్నారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. పురుగుల నివారణ మందు తాగిన అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. దీంతో బాధితుడు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. సకాలంలో స్పందించిన కడప వన్‌టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బందికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు..

# గండికి తరలివచ్చిన భక్తజనం

**ఘనంగా శ్రావణమాస రెండో శనివారోత్సవం**



క్యూలైన్‌లలో బారులు దీరిన భక్తులు



ప్రత్యేక అలంకరణలో వీరాంజనేయస్వామి

చక్రాయపేట : గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రావణమాసం రెండో శనివారోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకుని తరించారు. గత వారం కంటే ఈ సారి భక్తులు ఎక్కువగా వచ్చారు. వాహనాలు అధికంగా రావడంతో గండిలో సుమారు గంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో పోలీసులు కొద్ది సేపు వీరన్నగట్టుపల్లె, అద్దాల మర్రి క్రాస్ వద్ద వాహనాలు ఆపేశారు. దీంతో సమస్య తీరింది. ఉదయం నుంచి సాఫీగా ఉండిన క్యూలైన్లు మధ్యాహ్నం ఒక్కసారిగా నిండిపోయాయి. పలువురు భక్తులు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన, ఉప ప్రధాన, ముఖ్య అర్చకులు కేసరి, రాజారమేష్, రాజగోపాలా చార్యులు ఉదయాన్నే స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. కడప సర్వజన ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చక్రాయపేట ప్రభుత్వ వైద్యశాల తరఫున వైద్య శిబిరం నిర్వహించి అస్వస్థతకు గురైన వారికి సత్వరం చికిత్సలు చేశారు. ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి, చైర్మన్ రాఘవేంద్రప్రసాద్, వేంపల్లె జెడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. రెండవ శనివారం సుమారు 25 వేల మంది వరకు భక్తులు స్వామిని దర్శించుకొని ఉంటారని ఆలయ వర్గాల అంచనా. పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్, ఆర్కేవ్యాలీ, పులివెందుల రూరల్ సీఐలు గోవిందరెడ్డి, రాజు, ఆర్కేవ్యాలీ ఎస్సై రంగారావు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. భక్తుల కాలక్షేప నిమిత్తం రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి.

### అంజన్న సన్నిధిలో ప్రముఖులు

శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి గండికి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారితోపాటు పాలకమండలి ఆధ్వర్యంలో అర్చకులు వారిచే ప్రత్యేక పూజలు చేయించి, తీర్థప్రసాదాలు అందజేశారు.




## లారీ, బైక్ ఢీకొని యువకుడి మృతి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని పెన్నానది ఒడ్డున ఉన్న శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం వద్ద శుక్రవారం అర్ధరాత్రి లారీ, బైక్ ఢీకొనడంతో గురుప్రసాద్ (17)మృతి చెందగా, దస్తగిరి అనే యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పోట్లదుర్తి గ్రామానికి చెందిన గురుప్రసాద్, దస్తగిరి స్నేహితులు. వీరు శుక్రవారం రాత్రి బైక్‌పై ప్రొద్దుటూరు నుంచి స్వగ్రామమైన పోట్లదుర్తికి బయలుదేరారు. బైక్‌ను దస్తగిరి నడుపుతుండగా, వెనుక గురుప్రసాద్ కూర్చున్నాడు. మార్గంమధ్యలోని చెక్‌పోస్టు వద్ద రాగానే బైక్, ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గురుప్రసాద్, దస్తగిరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గురుప్రసాద్ మృతి చెందాడు. దస్తగిరిని మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. మృతుడి తండ్రి గుర్రప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ట్రాక్టర్ ఢీకొని తల్లీకూతుళ్లకు గాయాలు

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక జమ్మలమడుగు బైపాస్ రోడ్డులో ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో స్కూటీలో వెళ్తున్న తల్లీకూతుళ్లు గాయపడ్డారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చౌటపల్లెకు చెందిన ఆర్.దేవి జిల్లా ఆస్పత్రి వెనుక భాగంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నారు. ఆమె కుమార్తె శరణ్య కూడా అదే పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. ఈ క్రమంలో శనివారం పాఠశాల వదిలిన తర్వాత ఆమె కుమార్తెతో కలిసి స్కూటీలో చౌటపల్లెకు బయలుదేరారు. జమ్మలమడుగు బైపాస్ రోడ్డులోని ముక్తియార్ ఆయిల్ మిల్లు వద్దకు వెళ్లగానే.. పక్క వీధిలో నుంచి ట్రాక్టర్ వచ్చి ఢీకొంది. ఈ సంఘటనలో దేవితోపాటు కుమార్తె శరణ్యకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరులోని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## మెడికల్ స్టోర్‌లో అగ్ని ప్రమాదం

చాపాడు : చాపాడులోని శ్రీనివాస మెడికల్ స్టోర్‌లో శనివారం ఉదయం షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో మెడికల్ స్టోర్‌లోని రిఫ్రిజిరేటర్, ల్యాప్ టాప్, మందులు, టేబుల్స్, కుర్చీలతో పాటు సామగ్రి పూర్తిగా కాలిపోయింది. మెడికల్ స్టోర్‌లో నుంచి మంటలు, పొగలు రావటంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. మంటలను ఆర్పేందుకు తాము చర్యలు తీసుకున్నప్పటికీ.. అప్పటికే పూర్తిగా కాలిపోయినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు. రూ.4 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు మెడికల్ స్టోర్ నిర్వాహకుడు శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

## నివాసాల్లోకి దూసుకెళ్లిన కారు

చాపాడు : మైదుకూరు – ప్రొద్దుటూరు జాతీయ రహదారిలోని చాపాడు వద్ద శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రొద్దుటూరు నుంచి మైదుకూరుకు వెళుతున్న కారు చాపాడులోని ఎస్సీ కాలనీ వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన నివాసాల్లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. కారులో ఇరుక్కుపోయిన ఇద్దరు వ్యక్తులను.. స్థానికులు బయటికి తీశారు. డ్రైవర్ సురక్షితంగా బయటపడగా, పక్కనే కూర్చున్న వ్యక్తి చేతులకు గాయాలయ్యాయి. బాధితుడిని 108 వాహనం ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై చాపాడు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# రాపూరు రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు మృతి



మృతి చెందిన నాగమణి

చిట్వేలి : మండలంలోని రాపూరు ఘాట్ రోడ్డులో శుక్రవారం రాత్రి కొండను ఐచర్ వాహనం ఢీకొన్న సంఘటనలో మరో ఇద్దరు మహిళలు మృతి చెందారు. నెల్లూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 15 మంది రైల్వేకోడూరులోని పెళ్లిలో క్యాటరింగ్ చేయడానికి వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఇందుకూరు మండలం గమలపాలెం గ్రామానికి చెందిన కత్తి నాగమణి (52), కనకమ్మ తీవ్రంగా గాయపడి, కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. శుక్రవారం ఇందుకూరు మండలం గమలపాలెం గ్రామానికి చెందిన పత్రా దివ్య (45), నెల్లూరులోని బీవీ నగర్‌కు చెందిన చల్లా సుజాత (47) మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. ఇప్పటి వరకు ముగ్గురి మృతదేహాలకు శవపరీక్షలు నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలియజేశారు. ఈ సంఘటనలో మరో 11 మంది గాయపడి వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. వారిలో నెల్లూరులోని బీవీ నగర్‌కు చెందిన క్యాటరింగ్ మాస్టర్ అమర్నాథరెడ్డి, నెల్లూరులోని వెంకటేశ్వరపురానికి చెందిన డ్రైవర్ భాస్కర్, బుచ్చి మండలం కనగలపాడుకు చెందిన పద్మావతి, కోవూరు టౌన్‌కు చెందిన పి.లక్ష్మి, వెలుగు సుప్రజ, సి.నిర్మల, మర్రిపాడుకు చెందిన కల్లూరు శేషమ్మ, పాటూరు సునీత, నల్లల మర్రిపాడుకు చెందిన పి.సునీత, సోమలకు చెందిన పి.నాగమణి, ఆలూరు మండలం చెర్లో సంఘానికి చెందిన కొమ్మగిరి కృష్ణవేణి ఉన్నారు.

# విద్యతోపాటు ఉద్యోగం సాధించేలా శిక్షణ

- ఏపీ కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్
- కడప ఆర్ట్స్ కళాశాలలో మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన



మాట్లాడుతున్న కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్

వైవీయూ : డిగ్రీ విద్య అయిపోయిన వెంటనే ఉద్యోగం, ఉపాధి లభించేలా కోర్సులను తీర్చిదిద్దినట్లు ఏపీ కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి)లో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థి డిగ్రీ విద్య అయిపోగానే జీవితంలో స్థిరపడేలా నైపుణ్యాలను అందిపుచ్చుకునేలా కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. విద్యార్థులు చదువుకుంటూనే ఇంటర్న్‌షిప్‌ల ద్వారా స్కిల్స్ పెంపొందించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కళాశాల విద్య, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు, కంప్యూటర్ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. కడప ఆర్‌జేడీ డాక్టర్ బాబు మాట్లాడుతూ మెగా జాబ్‌మేళాలకు చక్కటి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల ఆర్‌జేడీ డాక్టర్ నాగలింగారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యలో వస్తున్న సంస్కరణలు విద్యార్థులకు మేలు చేస్తాయన్నారు. కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాకు 2640 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఈ మేళాకు వివిధ కంపెనీలు విచ్చేసి అర్హత కలిగిన వారిని ఎంపిక చేసుకుంటాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు రాతపరీక్ష, ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ తదితర విధానాల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. కాగా ఈ మేళాలో దాదాపు 40 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూ ప్రక్రియ నిర్వహించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ అనిల్‌కుమార్, అకడమిక్ ఆఫీసర్ సుధాకర్, నంద్యాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శశికళ, ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. సలీంబాషా, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# బాధితురాలికి బంగారం అప్పగింత



కృష్ణవేణికి బ్యాగ్‌ను అప్పగిస్తున్న సీఐ సదాశివయ్య

జమ్మలమడుగు : పోగొట్టుకున్న రూ.3 లక్షల విలువైన బంగారాన్ని బాధితురాలికి అప్పగించిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా కొలిమిగుండ్లకు చెందిన కృష్ణవేణి శనివారం జమ్మలమడుగుకు షాపింగ్ కోసం వచ్చింది. ఈ క్రమంలో మూడు లక్షల విలువ గల 5 తులాల బంగారం ఉన్న బ్యాగ్‌ను పోగొట్టుకుంది. వెంటనే స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో సీఐ సదాశివయ్య సిబ్బందిని రంగంలోకి దించారు. కానిస్టేబుల్ మధుసూధన్‌రెడ్డి, ఈశ్వరయ్య, రియాజ్‌లు బాధితురాలు తిరిగిన ప్రాంతాలను పరిశీలించారు. ఏ ప్రాంతాలలో తిరిగిందో సీసీ కెమెరాల ద్వారా తెలుసుకుని ఆమె బ్యాగ్‌ను గుర్తించారు. బ్యాగ్‌లో ఐదు తులాల బంగారం ఉంది. ఆ బ్యాగ్, బంగారాన్ని కృష్ణవేణికి అప్పగించారు. గంట వ్యవధిలోనే బ్యాగ్ గుర్తించడంతో జిల్లా ఎస్పీ అన్బురాజన్ జమ్మలమడుగు పోలీసులను అభినందించారు.

# బెటాలియన్ అధికారి భార్య దౌర్జన్యం

కడప అర్బన్ : కడప నగరం వైవీ స్ట్రీట్‌లోని వస్త్ర దుకాణంలో డబ్బులను ఇవ్వకుండా వారితో గొడవ పడుతున్న బెటాలియన్ అధికారి భార్య అడ్డంగా దొరికిన వీడియో శనివారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. సిద్దవటం మండలంలోని 11వ బెటాలియన్‌కు చెందిన ఓ అధికారి భార్య వస్త్ర దుకాణాల్లో కొన్ని నెలలుగా బట్టలు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వడం లేదు. ఓ కానిస్టేబుల్ సాయంతో ఆమె బెదిరింపులకు పాల్పడుతోందని దుకాణ యజమానులు కడప వన్‌టౌన్ పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సంఘటనపై కడప వన్‌టౌన్ పోలీసులు ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరి డబ్బులు వారికి ఆమె అందజేసి వెళ్లిపోయినట్లు సమాచారం.


# సాక్షి క్లాసిఫైడ్స్

## AUTOMOBILES

### VEHICLE FOR SALE

■ FOR SALE : Etios 2014, Innova G4 - 2016 Model, 7 Seater, Quarterly Tax. For Sale. For Further Details Please Contact : 93812 41348. [NA-11507]

## EDUCATION

■ రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ మరియు డైరెక్ట్ 10th Class APOSS ద్వారా కేవలం 7 నెలలో అయిపోవును. ఆచార్య నాగార్జున, ఆంధ్ర యూనివర్సిటీ ద్వారా, BA, B.Com, B.Sc, MA, M.Com, MSC కోర్సులు కలవు. వివరాలకు సంప్రదించండి: 9963095103. [C-1191566]

### DISTANCE EDUCATION

■ ఒకే సం.లో 10వ తరగతి/ఇంటర్మీడియట్ కేవలం (MPC, Bi.PC, M.Bi.PC, CEC) గ్రూపు లందు చేరుటకు ఈ సం.లో చివరి అవకాశం. Exams: March 2024, 8247457565. [T-4545]

### MEDICAL LAB TECHNICIAN

■ 10thపాస్/ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశము గల Nursing/ MLT (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) కోర్సు లందు చేరుటకు ఈ సం.లో చివరి అవకాశం. 93477 62224. [T-4546]

## REAL ESTATE

### LEASE/ RENT

■ 12000Sft Commercial Hospital Building for Rent in Eluru, Near Old Bus Stand, Contact Cell: 9848112379. [T-2031]

### PLOT FOR SALE

■ ప్రొద్దుటూరు టౌన్: మైతుకూర్ రోడ్ ఔటర్ రింగురోడ్డు కి దగ్గరలో NGO కాలనీ 7.5 సెంట్స్ (350 గజాలు) ప్లాట్ అమ్మబడును. ఫోన్ : 9177509204. [HA-11744]

### FLAT FOR SALE

■ Newly Constructed Appartment for Sale @ NGO's Colony, Kadapa, Opp.More Supermarket Lane, 1st Left, 3BHK, 1600Sft, ✆ 98491 23417, 94412 10718. [T-2032]

## SERVICE

### పాస్‌పోర్ట్ పోయినది

■ అన్నమయ్య జిల్లా, పెనగలూరు మండలం, సింగారెడ్డి పల్లె గ్రామం 3/120-C నెంబర్ గల ఇంటిలో నివసించు పంది కాళ్ళ శ్రీనివాసులు కుమారుడు అయినా పందికాళ్ళ విద్యాసాగర్ అను నేను జిరాక్స్ కాపీ కోసం పెనగలూరు వెళ్ళగా అక్కడ మా యొక్క పాస్‌పోర్ట్ కనిపించలేదు. పాస్‌పోర్ట్ నెంబర్ X0544143. దొరికిన వారు తెచ్చి ఇవ్వవలసినదిగా మనవి. సెల్ నంబర్ 9133573823. [C-1865]

### ఉచిత OP శిబిరం

■ వల్లా హాస్పిటల్, 7 రోడ్ సర్కిల్ నందు ఆర్థోపెడిక్ ఉచిత OP శిబిరం: 27-08-2023, ఆదివారం, సమయం: 9.00 AM నుండి 1.30 PM, గమనిక: రూ.2000/- విలువైన BMD బోన్ డెన్సిటీ టెస్ట్ ఉచితంగా చేయబడుతుంది. ఈ శిబిరంలో: కీళ్ళ నొప్పులు, మోకాళ్ల నొప్పులు, సర్వైకల్ స్పాండిలైటిస్, లంబార్ స్పాండిలైటిస్, సయాటికా, కీళ్లనొప్పులకు ఉచితంగా చూస్తారు. 9849040153. [C-777014]

### CHANGE OF NAME

■ I, UDAVAGANDLA MAGBUL BASHA, R/of D.No: 5/213-A, Near Police Station, Yerraguntla, Kadapa (Di), A.P.-516309. Have changed my name as SHAIK UDAVAGANDLA MAGBUL BASHA S/o. SHAIK UDAVAGANDLA RAHAMATHULLA (NEW NAME). [C-777211]

■ I, UDAVAGANDLA KARIMUN, R/of D.No: 5/213-A, Near Police Station, Yerraguntla, Kadapa (Di), A.P.-516309. Have changed my name as SHAIK UDAVAGANDLA KARIMUN W/o. SHAIK UDAVAGANDLA MAGBUL BASHA (NEW NAME). [C-777212]

### BUSINESS OFFER

■ స్త్రీ/పు రూ. 25000/- తో పార్ట్ / ఫుల్ టైం పనిచేస్తూ, ప్రతి నెల / వారం, మీకు సరిపడా ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ఫోన్ : 7416064527, 7416087357. [HA-189389]

### HEALTH CARE

#### NEURO

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060. [T-1793]

#### RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1835]

### WANTED

■ GAS Agencyలో వర్క్ చేయుటకు (Field Executives, Mechanics) కావలెను. Room+Food Free Salary 12,000 to 15000. Con: 7989318917. [C-777195]

■ ఇండియన్ పెట్రోల్ బంకులో పెట్రోలు పట్టుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 11,500, న్యూ RTC బస్టాండ్ దగ్గర, కడప. సంప్ర: 9705826592. [C-777012]

■ ప్రముఖ బ్యాటరీ షాపు నందు పనిచేయుటకు అకౌంటెంట్ (Female), డ్రైవర్స్ 4 వీలర్ లైసెన్స్ ఉండవలెను. మరియు హెల్పర్స్ కావలెను. కడప. సంప్ర: 9985988063, 7981121926. [C-777004]

■ WANTED TELE CALLERS: కడపలో పనిచేయుటకు Telugu, Hindi, English బాషా మాట్లాడ కల్గిన Tele Callers కావలెను. Cell: 9640614336. [C-777210]

■ Wanted Faculty Teachers: Wanted Computer operator- Ladies only and One Chemistry Teacher Male/ Female Part Time, Send your Resume to the below E-mail or attend personally before 31st August. E-mail:sereddy19@gmail, Sree Shanthi nikethan High School, Sankarapuram, Kadapa. Ph: 9866891654, 9885801061. [C-777001]

■ WANTED ACCOUNTANT: LEBAKA WELLNESS Pvt Ltd కంపెని నందు Bills & Accounts & System work చూసుకొనుటకు Accountant కావలెను. Cell: 9640614336. [C-777209]

■ Anju కిడ్స్‌వేర్ నందు పని చేయుటకు యువతి /యువకులు కావలెను.ఆకర్షణీయమైన జీతం. లోకల్ వారికీ ప్రాధాన్యత. K.K. స్ట్రీట్, ప్రొద్దుటూరు. సం॥6281417634. [C-1220176]

■ WANTED TEACHERS :: Pre-Primary sitting teachers required for CBSE Schools in Kadapa. Contact SR Consultancy @ 7989852807. [C-1220053]

■ WANTED TEACHERS :: Primary teachers : all subjects required for CBSE Schools in Kadapa. Contact SR Consultancy @ 7989852807. [C-1220054]

■ WANTED TEACHERS :: High School teachers : all subjects required for CBSE Schools in Kadapa. Contact SR Consultancy @ 7989852807. [C-1220055]

■ WANTED PRINCIPALS :: Principals & Vice Principals required for CBSE Schools in Kadapa. Contact SR Consultancy @ 7989852807. [C-1220056]

■ ADVT ఇన్‌చార్జ్, ఎలక్ట్రీషియన్ జెంట్స్ టైలర్ కావలెను. ఇంటర్వ్యూ : 28.08.2023 సోమ, సం.ప్ర: డ్రస్ సర్కిల్, కోటి రెడ్డి సర్కిల్, కడప. [L-72]

■ హరేకృష్ణ హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/కావలెను. ఫ్రీ వసతి+భోజనం.జీ:18K. హైదరాబాద్ ఫోన్: 9640258899, విజయవాడ:9640648899 [H-189325]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15-16 వేలు, ఫోన్: 8247500952, 9515108830 [H-788526]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7993583999 [HA-543]

■ వివిధ శాఖలలో కాంట్రాక్ట్ & ఔట్ సోర్సింగ్ జాబ్స్ కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, జూ॥ అసిస్టెంట్స్, రికార్డ్ అసిస్టెంట్స్, ఆఫీసు అసిస్టెంట్స్ అ: 10th-PG, ఆకర్షణీయమైన జీతం. 9492881006 [G-7557]

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, వార్డ్‌బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-12052]

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. Work from Home కూడా అందుబాటులో ఉంది. P/T-8000/- F/T-ఆకర్షణీయమైన జీతం 9951420674 [G-4]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788737]

## గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

